నమస్తే తెలంగాణ
కామారెడ్డి
5 | నిజామాబాద్, సోమవారం 1 జూలై 2024 | KAMAREDDY

డీఎస్ అంతిమయాత్రలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

డీఎస్ దహన సంస్కారాలు నిర్వహిస్తున్న కొడుకు సంజయ్, చిత్రంలో ఎంపీ అర్వింద్, కుటుంబసభ్యులు

డీఎస్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు.. సీఎం

మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన డీఎస్.. ఉమ్మడి రాష్ట్రంలో కీలక నేతగా కొనసాగారని గుర్తుచేశారు. నిజామాబాద్ అభివృద్ధికి కృషి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. త్వరలోనే డీఎస్ కుటుంబసభ్యులను సచివాలయానికి పిలిపించుకొని చర్చించిన తర్వాత డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అన్నివిధాలుగా డీఎస్ కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

అశ్రునయనాలతో..

- ప్రభుత్వ అధికార లాంఛనాలతో డీఎస్ అంత్యక్రియలు
- నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఖలీల్‌వాడి, జూన్ 30: మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్‌కు ఇందూరు ప్రజలు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. నిజామాబాద్ నగరంలోని ప్రగతినగర్‌లో ఉన్న డీఎస్ ఇంటి నుంచి బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వరకు అశేష జనవాహిని అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో రహదారి మొత్తం జనసంద్రంగా మారింది. బైపాస్ రోడ్డులోని డి.శ్రీనివాస్ కుటుంబీకులకు చెందిన వ్యవసాయక్షేత్రంలో ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సంతాప సూచకంగా పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. పెద్దకుమారుడు సంజయ్ తన తండ్రి డీఎస్ చితికి నిప్పంటించారు. అంతకు ముందు హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రగతినగర్‌కు చేరుకొని డీఎస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అర్వింద్, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్ అలీ ఉన్నారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, రాకేశ్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, నగర మేయర్ దండు నీతుకిరణ్ తదితరులు డీఎస్ పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, డీఐజీ సుధీర్‌బాబు, సీపీ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మకరంద్ తదితర అధికారులు డీఎస్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

డీఎస్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిగాల

ధర్పల్లి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్, చేతులెత్తి తమ అభిప్రాయాలు తెలియజేస్తున్న రైతులు

ఆంక్షలు లేకుండా భరోసా ఇవ్వాలి

ధర్పల్లి, జూన్ 30 : వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులందరికీ ప్రభుత్వం రైతుభరోసా అందించాలని మండలంలోని రైతులు కోరారు. రైతుబంధు పథకానికి సంబంధించి అధికారులకు సలహాలు, సూచనలు అందజేశారు. ధర్పల్లి మండలంలోని ధర్పల్లి, రామడుగు, హొన్నాజీపేట్ సొసైటీల్లో రైతుబంధు పథకంపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభలను ఆదివారం ఏర్పాటు చేశారు. సభకు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ హాజరై రైతుల నుంచి సలహాలు, సూచనలు సేకరించారు. ఆబాదిలోకి వచ్చిన భూములకు తప్ప వ్యవసాయం చేస్తున్న భూమికి తప్పకుండా రైతు భరోసా ఇవ్వాలని రైతులు సూచించారు. కుటుంబంలో ఎంత మంది రైతులున్నా ఒక్కో రైతుకు 10 ఎకరాల వరకు రైతుబంధు ద్వారా డబ్బులు అందించాలని అన్నారు. పెట్టుబడి సాయాన్ని సకాలంలో అందించాలని మరికొంత మంది రైతులు కోరారు. రైతుల సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, సొసైటీ స్పెషల్ ఆఫీసర్ ఆనంద్‌కుమార్, ఏఈవో లక్ష్మీ ప్రసన్న, సొసైటీ వైస్‌చైర్మన్ గున్నయ్య, నాయకులు నల్ల హన్మంత్‌రెడ్డి, పోతరాజు, శ్రీనివాస్‌నాయక్, రాజాగౌడ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

వైరల్ అలర్ట్

సీజనల్ వ్యాధుల ముప్పు

- పెరుగుతున్న డెంగీ, మలేరియా కేసులు
- శుభ్రత పాటించాలని వైద్యుల సూచన
- కంపు కొడుతున్న కాలనీలు.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు



వానకాలం మొదలైంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పుడిప్పుడే చెదురుమదురు జల్లులు కురుస్తున్నాయి. తొలకరితో మొదలయ్యే వ్యాధులు అంతుచిక్కవు. ప్రధానంగా పిల్లలు, వృద్ధుల విషయంలో సీజనల్ వ్యాధులను కట్టడం చేయడం సామన్య విషయం కాదు. వర్షాలు పూర్తిగా కురవక ముందే దవాఖానలు కిటకిటలాడుతున్నాయి. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, టైఫాయిడ్, జ్వరం వంటి వ్యాధులతో జనం దవాఖానలను ఆశ్రయిస్తున్నారు.

ప్రభుత్వ దవాఖానలో అన్నిసౌకర్యాలు..

ప్రభుత్వ దవాఖానలో నిరంతరం వైద్యసేవ లందిసు న్నాం. వైద్యులందరూ అందుబాటులో ఉన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నాం. ప్రజలకు ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. అన్ని సౌకర్యాలు ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్నా యి.

-ప్రతిమారాజ్,
ప్రభుత్వ దవాఖాన సూపరిటెండెంట్

అప్రమత్తంగా ఉండాలి..

ప్రజలు చాలా అప్రమత్తంగా ఉం డాలి. నిత్యం చేతులు శుభ్రపరుచుకోవాలి. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి. అప్రమత్తంగా ఉంటేనే రోగాలు రావు. వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్ విస్తరిస్తుం ది. కాచి వడబోసిన నీటిని తీసుకోవడం ఉత్తమం. వైద్యశా ఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- తుకారాం రాథోడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి

ఖలీల్‌వాడి, జూన్ 30 : వాతావరణంలో మార్పులు రావడంతో సీజనల్ వ్యాధుల విజృంభణ మొదలైంది. ఇటీవల కురిసిన మోస్తరు వర్షాలతో పల్లె, పట్టణాలను జ్వరాలు చుట్టుముట్టాయి. కలుషిత నీరు, ఆహారం, అపరిశుభ్ర వాతావరణం తదితర కారణాలతో సీజనల్ వ్యాధులు దరి చేరుతాయి. గాలిలో తేమశాతం ఎక్కువగా ఉండడం, వర్షంలో తడవడంతో జలుబుతోపాటు వైరల్ ఫీవర్లు నమోదయ్యే అవకాశం ఉన్నది. వైరస్, బ్యాక్టీరియాలు ఆహారం, నీటిలో కలిస్తే అతిసార, డయేరియా, నీళ్ల విరోచనాలు, రక్తవిరోచనాలు అవుతాయి. వైరల్ ఫీవర్‌తోపాటు డెంగీ సైతం వస్తుండడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దీంతో వైద్యారోగ్యశాఖ అప్రమత్తమయ్యింది. డాక్టర్లు, వైద్య సిబ్బందికి సెలవులను రద్దు చేసి, అత్యవసరం ఉంటే తప్ప ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఎవరికైనా జ్వరం వచ్చిందనే సమాచారం రాగానే సంబంధిత వైద్యసిబ్బందిని అప్రమత్తం చేసి, సమీప దవాఖానలకు పంపించి చికిత్స అందిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు ఏరియా దవాఖానలు, పది అర్బన్ సెంటర్లు, ఎనిమిది కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. వీటి పరిధిలో నమోదవుతున్న వ్యాధుల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 60 డెంగీ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం వ్యాధిగ్రస్తులు కోలుకుంటున్నారని, ఎవరూ చనిపోలేదని అధికారులు తెలిపారు. సీజనల్ వ్యాధులకు సరిపడా మందులు ఉన్నాయని డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా సీజనల్ ఇబ్బందులతో రోజుకు వందల సంఖ్యలో ప్రైవేటు దవాఖానలను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇందూరులో శుభ్రత కరువు..

వానకాలం ప్రారంభం కావడంతో పరిసరాలు శుభ్రంగా ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. కానీ నిజామాబాద్ నగరంలో మాత్రం శుభ్రత కరువైంది. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ తూతూ మంత్రంగా చేపడుతున్నారు. ప్రతి డివిజన్‌లో దుర్గంధం వెదజల్లుతున్నది. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఫాగింగ్ మిషన్లతో ప్రతి డివిజన్‌లో పిచికారీ చేయాల్సి ఉండగా.. ఆ ఫాగింగ్ మిషన్లు కనుమరుగయ్యాయి. దీంతో దోమల తీవ్రత ఎక్కువై డెంగీ, మలేరియా వంటి వ్యాధులకు దారితీస్తున్నాయి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
దేవుని హరినాథ్
అధ్యక్షులు RMP & PMP అసోసియేషన్, రాజంపేట
వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవచేస్తున్న వైద్యులందరికీ "డాక్టర్స్ డే" శుభాకాంక్షలు...
ఈశ్వర్ ప్రథమ చికిత్సాలయం గ్రా॥ & మం॥ రాజంపేట, జి॥ కామారెడ్డి

డాక్టర్స్ డే శుభాకాంక్షలు మండలం పిట్లం, జిల్లా కామారెడ్డి
నర్సింహా మెడికల్ & జనరల్ స్టోర్ | ప్రభు మెడికల్ & జనరల్ స్టోర్ | కృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్
సాయి శ్రీనివాస మెడికల్ & జనరల్ స్టోర్ | వెంకటేశ్వర మెడికల్ & జనరల్ స్టోర్ | ట్రెడెంట్ మెడికల్ & జనరల్ స్టోర్
అంజిని మెడికల్ & జనరల్ స్టోర్ | మెడిజన్ ఫార్మసి | విజయలక్ష్మి ఫార్మసి
యాదగిరి ఫార్మసి | యాదగిరి మెడికల్ & జనరల్ స్టోర్ | లక్ష్మీ మెడికల్ & జనరల్ స్టోర్
రామేశ్వర మెడికల్ & జనరల్ స్టోర్ | లక్ష్మీ ప్రసన్న మెడికల్ & జనరల్ స్టోర్ | హెల్త్ కేర్ మెడికల్ & జనరల్ స్టోర్
శివసాయి మెడికల్ & జనరల్ స్టోర్ | రామలింగేశ్వర మెడికల్ & జనరల్ స్టోర్ | భవాణి మెడికల్ & జనరల్ స్టోర్
లయ మెడికల్ & జనరల్ స్టోర్ | గౌరీశంకర్ వెటర్నరీ మెడికల్ | తిరుమల వెటర్నరీ మెడికల్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఎల్లప్పుడు రెడీగా ఉండే వారే మన వైద్యులు అలాంటి వైద్యులందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
DR.RAHEEM KHAN | DR.GANGA SINGH PADWAL
DR.SRIDHAR REDDY | DR.BASWA RAJ
DR.KOLE VIKRAM
శుభాకాంక్షలతో...
డాక్టర్స్ అసోసియేషన్
గ్రా॥ & మం॥ బిచ్కుంద, జి॥ కామారెడ్డి

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు...
డా॥ వి.ప్రవీణ్‌కుమార్ M.B.B.S., F.I.D (IMA) (Regd.No.64635)
డా॥ వి.సుధరిక B.D.S (Osm) (Regd.No.14104) Managing Director
వైద్యులంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న నా తోటి డాక్టర్లందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు...
సమన్విత హాస్పిటల్ & ఫెర్టిలిటి సెంటర్
సంతానం లేనివారికి ప్రత్యేక చికిత్స చేయబడును.
కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న రాజా జిరాక్స్ ప్రక్కరోడ్, శ్రీరాంనగర్ కాలనీ కామారెడ్డి. సెల్: 99089 04300, 98487 77931.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవచేస్తున్న వైద్యులందరికి "డాక్టర్స్ డే" శుభాకాంక్షలు...
శుభాకాంక్షలతో...
RMP & PMP వెల్ఫేర్ అసోసియేషన్
మం॥ గాంధారి, జి॥ కామారెడ్డి